# పత్రికా ప్రకటన

## ఆర్థిక రాజధానిగా మారనున్న విశాఖపట్నం

## విశాఖ సమగ్ర అభివృద్ధికి దృక్పథ ప్రణాళిక

వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వీఎంఆర్డీఏ, నవంబర్ 25: దృక్పథ (పెరెస్పెక్టివ్ ప్లాన్ ) ప్రణాళిక విశాఖ సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కార్యలయం లో సోమవారం పెరెస్పెక్టివ్ ప్లాన్ పై బిల్డర్లు , డెవెలపర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా వివరించారు. తొలుత చైర్మన్ మాట్లాడుతూ విశాఖపట్నం లో పరిశ్రమలు, , పెట్టుబడులు, ఐ.టి , విద్య తదితర రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, వాటికోసం ఒక దృక్పధ ప్రణాళిక అవసరమని, అందుకోసమే వీఎంఆర్డీఏ ద్వారా ప్రణాళికలు తయారుచేయడం జరిగిందని తెలిపారు. 2051 వరకు తయారు చేసే ఈ దృక్పథ ప్రణాళికలో అన్ని విషయాలను పొందుపరచడం జరిగిందని, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినుధుల సలహాలు, సూచనలను కూడా ఇందులో పొందుపరచడానికే అందరి తో సమావేశాలు ఏర్పాటు చేసున్నామని అన్నారు. విశాఖ వాసులుగా విశాఖ సమగ్రాభివృద్ధికి మీరిచ్చే సలహాలను స్వీకరిస్తామని, వాటితో మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గత మాస్టర్ ప్లాన్ 2021 తో ముగుస్తుందని, 2020 నాటికే ముసాయిదా ప్రణాళిక తయారు చేస్తామని, అందరికి ఆమోదయోగ్యంగా తుది ప్రణాళిక తయారవుతుందని, నిర్మాణాత్మకమైన సలహాలన్నిటిని స్వీకరిస్తామని తెలిపారు.

వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించడమ్ లో మేధావులంతా భాగస్వాములు కావాలని కోరారు. అందరి సలహాలు, సూచనల కోసం ఒక వెబ్సైట్ ను కూడా ఉంచామని, మౌఖికంగా, రాత పూర్వకంగా కూడా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం విశాఖపట్నం ముఖ్య కేంద్రమైందని, అందరి చూపు ఇక్కడే ఉందని, అందుకు తగ్గట్టుగా మన ప్రణాళికలు ఉండాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ తయారీ కి ఈ పెరెస్పెక్టివ్ ప్రణాళిక ఒక మాతృక వంటిదని, దీని నుండే మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్ తయారవుతాయని అన్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రశ్ఫుటించేలా తుది ప్రణాళిక ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో లీ అసోసియేట్ సంస్థ ప్రతినిధులు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ , ఏ.పి.చాంబర్ ఆఫ్ కామర్స్ , ఇంటాక్ , ఏ.పి. చాంబర్స్ ప్రతినిధులు, పలువురు ఆర్కిటెక్ట్ లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

జారీ: పి. ఆర్.ఓ, వీఎంఆర్డీఏ